నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
10 ఏప్రిల్ 2024
పేజీలు 8

**సాయిప్రణీత్**

భారత బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాయిప్రణీత్ ఆటకు వీడ్కోలు పలుకుతున్నట్లు మార్చి 4న ప్రకటించాడు. అతడు తన కెరీర్ మొత్తంలో 255 విజయాలు సాధించి, 151 పరాజయాలు ఎదుర్కొన్నాడు. ప్రస్తుతం వరల్డ్ ర్యాంకింగ్స్‌లో 46వ స్థానంలో ఉన్న అతడు 2019లో అత్యుత్తమంగా 10వ ర్యాంక్ సాధించాడు. 2019లో అర్జున అవార్డు అందుకున్నాడు. అమెరికాలోని నార్త్ కరోలినా క్లబ్‌లో అతను కోచ్‌గా సేవలందించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు.

# మహిళా సాధికారత పెంపొందించడం.. ఆరోగ్య భద్రత కల్పించడం

## తెలంగాణ నూతన పథకాలు

**రెండు ఫైళ్లపై సంతకాలు**

- తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత (2023, డిసెంబర్ 7) తొలి రోజు రెండు ఫైళ్లపై సంతకాలు చేసింది. అవి..
  1) ఆరు గ్యారంటీల ముసాయిదా
  2) దివ్యాంగురాలైన రజనీకి ఉద్యోగం

**ఆరు గ్యారంటీలు**

1) గృహజ్యోతి
2) రైతుభరోసా
3) చేయూత
4) ఇందిరమ్మ ఇండ్లు
5) మహాలక్ష్మి
6) యువ వికాసం

**మహాలక్ష్మి**

- ఈ పథకాన్ని 2023, డిసెంబర్ 9న ప్రవేశ పెట్టారు. దీనిలో మూడు ఉప పథకాలు ఉన్నాయి.
  1) ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
  2) రూ.500కే గ్యాస్ సిలిండర్
  3) మహిళలకు ప్రతి నెలా రూ.2500
- తొలి ఉచిత టికెట్ పొందినది బాక్సర్ నిఖత్ జరీన్.

**విధి విధానాలు**

1) తెలంగాణ రాష్ట్రంలో ఉంటున్న అన్ని వయసుల బాలికలు, మహిళలు, లింగమార్పిడి వ్యక్తులు దీనికి అర్హులు.
2) తెలంగాణ రాష్ట్రంలోని పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్‌లో సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రాష్ట్ర పరిధిలో ఎక్కడైనా ప్రయాణించవచ్చు.
3) ప్రయాణ సమయంలో స్థానికత ధ్రువీకరణ కోసం గుర్తింపు కార్డు చూపించాలి.
4) బస్సుల్లో ప్రయాణం చేసే మహిళలకు జీరో టికెట్ ఇస్తున్నారు.

- మహాలక్ష్మి పథకంలో మరో ఉప పథకం అయిన రూ.500కే గ్యాస్ సిలిండర్ 2024, ఫిబ్రవరి 27న సచివాలయంలో ప్రారంభం.
- ముఖ్య ఉద్దేశం– మహిళా సాధికారత, పొగ రహిత వంట కోసం
- దీని కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవాలి.
- ఈ పథకంలో మొత్తం లబ్ధిదారులు 39.5 లక్షలుగా గుర్తించారు.
- తెల్ల రేషన్ కార్డు ఉండాలి.
- అర్హులైన లబ్ధిదారుల పేరుమీద ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్ ఉండాలి.
- మూడేండ్ల వినియోగాన్ని పరిగణనలోకి తీసుకొని దాని యావరేజ్ ఆధారంగా సిలిండర్లను కేటాయిస్తారు.
- మొదటగా వినియోగదారుడు మొత్తం డబ్బును చెల్లించాలి. ఆ తర్వాత సబ్సిడీ మొత్తాన్ని ఖాతాలో జమ చేస్తారు.

**చేయూత పథకం**

- ఈ పథకంలో రెండు కార్యక్రమాలు ఉన్నాయి.
  1) 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా.
  2) రూ.4 వేల నెలవారీ పెన్షన్ (అమల్లోకి రాలేదు)

**రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా**

- 2023, డిసెంబర్ 9న శాసనసభ ఆవరణలో ప్రారంభించారు.
- ఈ పథకం ప్రధాన ఉద్దేశం 'ఆరోగ్య భద్రత కల్పించడం'.
- గతంలో రూ.5 లక్షల వరకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం అందించేవారు. దీన్ని ప్రస్తుతం రూ.10 లక్షలకు పెంచారు.
- ఈ పథకం బీపీఎల్ రేఖకు దిగువన ఉన్న 90.10 లక్షల కుటుంబాలకు వర్తింపజేస్తారు.

**గృహజ్యోతి పథకం**

- దీన్ని 2024, ఫిబ్రవరి 27న సచివాలయంలో ప్రారంభించారు.
- ఈ పథకం ముఖ్య ఉద్దేశం– గృహ అవసరాలకు, 200 యూనిట్లలోపు గల వారికి ఉచిత విద్యుత్ అందించడం.

**విధి విధానాలు**

- ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు
- తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు కలిగి ఉండి, వాటిని లింక్ చేసి ఉండాలి.
- ఇది కేవలం గృహ అవసరాలకు మాత్రమే వర్తిస్తుంది. వ్యాపార వినియోగానికి ఈ పథకం వర్తించదు.
- ఈ పథకానికి సంబంధించిన జీరో బిల్లులు మార్చి మొదటి వారం నుంచి జారీ చేశారు.



**ఇందిరమ్మ ఇండ్ల పథకం**

- 2024, మార్చి 11న భద్రాచలంలో ఈ పథకాన్ని ప్రారంభించారు.
- ముఖ్య ఉద్దేశం– ఇల్లు లేని వారికి ఇంటి స్థలం + రూ.5 లక్షలు, సొంత ఇంటి స్థలం కలిగి ఉన్న రూ.5 లక్షలు ఇస్తారు.
- తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తారు.
- ఆహార భద్రత కార్డు ఆధారం చేసుకొని లబ్ధిదారుల గుర్తింపు
- లబ్ధిదారుడు దారిద్ర్యరేఖకు దిగువన ఉండాలి.
- ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా నిర్ణయించారు.
- ప్రభుత్వం సంవత్సరానికి 4.5 లక్షల ఇండ్ల నిర్మాణం చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది.
- మహిళల పేరిట ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తారు.
- జిల్లా ఇన్‌చార్జి మంత్రిని సంప్రదించి జిల్లా కలెక్టర్ ఇండ్లు మంజూరు చేస్తారు.
- గ్రామ, వార్డు సభల్లో ఆమోదం పొందిన తర్వాత కలెక్టర్ ఎంపిక చేస్తారు.

**నాలుగు దశల్లో సబ్సిడీ**

1) బేస్‌మెంట్ స్థాయి– రూ.1 లక్ష
2) పై కప్పు స్థాయి– రూ.1 లక్ష
3) పై కప్పు నిర్మాణం తర్వాత– రూ.2 లక్షలు
4) నిర్మాణం పూర్తయిన తర్వాత– రూ.1 లక్ష

**అభయహస్తం లోగో–ప్రజాపాలన**

- 2023, డిసెంబర్ 27న లోగోను ఆవిష్కరించారు.
- 2023, డిసెంబర్ 28 నుంచి 2024, జనవరి 6 వరకు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చారు.
- ప్రజాపాలన దరఖాస్తులో 5 పథకాల వివరాలు ఉన్నాయి. దీనిలో లేనిది యువ వికాసం.
- ఆరు గ్యారంటీల అమలుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు (2024, జనవరి 8).
- మంత్రివర్గ ఉప సంఘంలోని సభ్యులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చైర్మన్, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇతర సభ్యులు.
- ఈ ప్రజాపాలన దరఖాస్తుల సంఖ్య– 1.05 కోట్లు. ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేయాలని నిర్ణయించారు.
- అభయహస్తం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం 2024–25 మధ్యంతర బడ్జెట్‌లో రూ.53,196 కోట్లు కేటాయించారు.

**ఇతర పథకాలు**

**తెలంగాణ మహిళాశక్తి**

- ఈ పథకాన్ని 2024, మార్చి 12న సీఎం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించారు.

**గ్రూప్–1 ప్రత్యేకం**

**ఉద్దేశం:** మహిళా సాధికారత కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు పునఃప్రారంభించారు.

- వాస్తవంగా ఈ పథకం 2014 నుంచి అమల్లో ఉంది. 2019–20 నుంచి నిధులు నిలిపివేయడం వల్ల తిరిగి ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారు.

**విధివిధానాలు**

- ఒక్కో గ్రామ పరిధిలో రూ. కోటి వరకు రుణం.
- మొదటి ఏడాదిలో 5 వేల గ్రామాలకు రూ.5000 కోట్ల రుణాలు.
- మహిళా సంఘాల సభ్యుల కోసం ప్రత్యేకంగా రుణ బీమా పథకం అమలు హామీ. సభ్యులు మరణిస్తే రుణమాఫీ చేసే విధానం బీమా అమలు.
- 63.86 లక్షల మంది మహిళలకు 5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించడం

**టీ సేఫ్**

- ట్రావెల్ సేఫ్‌ను 2024, మార్చి 12న ప్రారంభించారు.
- ఉద్దేశం– మహిళలు, చిన్నారుల కోసం భారతదేశంలో మొట్టమొదటి రైడ్ మానిటరింగ్ సర్వీసెస్.
- టీ సేఫ్‌ను పోలీస్ శాఖ నిర్వహిస్తుంది.
- ఒంటరిగా ప్రయాణించే మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి ఆపద సమయంలో రక్షించడం కోసం దీన్ని ప్రవేశ పెట్టారు.
- ఈ సేవలు స్మార్ట్ ఫోన్, ప్రాథమిక ఫోన్లలో లభ్యం.
- ఫోన్ ద్వారా 100 లేదా 112 నంబర్‌కు ఫోన్ చేసి ఐవీఆర్ ఆప్షన్ ద్వారా 8 నంబర్‌ను ఎంపిక చేసుకుని ఈ సేవలను పొందవచ్చు.

**గిగ్ వర్కర్ల కోసం ప్రమాద బీమా**

- ఈ పథకాన్ని 2023, డిసెంబర్ 24న సీఎం ప్రకటించారు.
- ఈ పథకాన్ని ఫుడ్ డెలివరీ, క్యాబ్‌లు, ఆటోరిక్షాల కార్మికులకు 5 లక్షల ప్రమాద బీమా అందించడానికి ఈ పథకాన్ని ప్రకటించారు.
- రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వం 10 లక్షల ఆరోగ్య భద్రతను కల్పిస్తుంది.
- ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తుంది.

**అమ్మకోసం**

- పథకం ప్రారంభం– 2024, మార్చి 11
- ఉద్దేశం– నూతనంగా ప్రసవించిన తల్లుల కోసం.
- బిడ్డ ప్రసవించిన సంవత్సరం పాటు స్త్రీల మానసిక ఆరోగ్యం, ఇన్ఫెక్షన్లు, ఇతర సమస్యలను పరిష్కరించడానికి ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారు.
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వారంలో ఒక రోజును ప్రత్యేకంగా తల్లులకు కేటాయిస్తారు.

## మాదిరి ప్రశ్నలు

1. కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారంటీలకు 2024–25 రాష్ట్ర మధ్యంతర బడ్జెట్‌లో ఎంత కేటాయించింది?
   1) రూ.22,500 కోట్లు
   2) రూ.53,196 కోట్లు
   3) రూ.2,418 కోట్లు
   4) రూ.54,196 కోట్లు
2. గృహజ్యోతి పథక ముఖ్య ఉద్దేశం ఏమిటి?
   1) గృహ, వాణిజ్య అవసరాలకు 200 యూనిట్లలోపు వారికి ఉచిత విద్యుత్ అందించడం
   2) రూ.500కే గ్యాస్ సిలిండర్
   3) ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
   4) గృహ అవసరాలకు 200 యూనిట్లలోపు గల వారికి ఉచిత విద్యుత్
3. ప్రజాపాలన దరఖాస్తులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ తేదీల మధ్య స్వీకరించింది?
   1) 2023, డిసెంబర్ 26 నుంచి జనవరి 5 వరకు
   2) 2023, డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు
   3) 2023, డిసెంబర్ 27 నుంచి జనవరి 6 వరకు
   4) 2023, డిసెంబర్ 28 నుంచి జనవరి 8 వరకు



4. తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన దరఖాస్తు ద్వారా కింది ఏ పథకానికి సంబంధించిన వివరాలను ఇవ్వలేదు?
   1) రైతు భరోసా 2) చేయూత
   3) యువ వికాసం 4) మహాలక్ష్మి
5. తెలంగాణలో మహిళలు చిన్నారుల కోసం రైడ్ మానిటరింగ్ సర్వీసెస్ కింది ఏ పథకం ద్వారా అమలు చేస్తున్నారు?
   1) తెలంగాణ మహిళా శక్తి
   2) మహాలక్ష్మి
   3) టీ సేఫ్ 4) అమ్మకోసం
6. రైతుభరోసా కార్యక్రమంలో లేని అంశం ఏది?
   1) వ్యవసాయ కూలీలకు రూ.12,000
   2) ఏటా కౌలు రైతులకు రూ.15,000
   3) అన్ని పంటలకు రూ.500 బోనస్
   4) అన్నీ సరైనవి

**సమాధానాలు**

1–2, 2–4, 3–2, 4–3, 5–3, 6–3.

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

